# పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్, ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి8) గురువారం వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు.సైబర్ క్రైమ్స్ ర్యాగింగ్ మరియు డ్రగ్స్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు.సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు.మహిళల కోసం పోలీస్ శాఖ తరపున షీ టీమ్స్,భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని తెలిపారు.తెలిసి తెలియక కొంతమంది అమాయకులు ఆన్లైన్లో,మెసేజ్ ల రూపంలో వచ్చిన లింకులను క్లిక్ చేసి తెలియకుండా పోగొట్టుకుంటున్నారని తెలిపారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండటమే కాకుండా చుట్టుప్రక్కల వారికి,బంధువులకు కూడా సూచించారు.ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.గంజాయికి బానిసలైన యువకులు ఎక్కడెక్కడ అయితే గంజాయి సేవిస్తున్నారో జిల్లా వ్యాప్తంగా అట్టి ప్రదేశాలను గుర్తించడం జరిగిందని,రవాణా చేసే వారిపైనే కాకుండా గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఎవరికైనా నిషేధిత గంజాయి గురించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు.సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.స్కూళ్లు,కళాశాలలలో ర్యాగింగ్ పేరుతో ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్,సుజాతనగర్ ఎస్సై సోమేశ్వర్,కళాశాల యాజమాన్యం వెంకటేశ్వర రావు, లక్ష్మీనారాయణ, సీతారాంప్రసాద్ శ్రీకాంత్ లతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేర సమీక్ష సమావేశం



హుస్నాబాద్ ఏసిపి ఆఫీస్ లో హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని సిఐ ,హుస్నాబాద్ ,కోహెడ మరియు అక్కన్నపేట మండలాలకు సంభందించిన ఎస్సైలు మరియు ఇన్వెస్టిగేషన్ అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని హుస్నాబాద్ ఏసిపి సతీష్ వాసాల నిర్వహించడం జరిగింది ...ఇందులో నేరాల పురోగతి,దొంగతనాల ఛేదన ,శాంతిభద్రతల పరిరక్షణ మొదలగునవి సమీక్షించడం జరిగింది ... ఇందులో హుస్నాబాద్ సిఐ కిరణ్ ,ఎస్సై మహేష్ ,కోహెడ ఎస్సై తిరుపతి ,అక్కన్నపేట్ ఎస్సై వివేక్ మరియు ఇన్వెస్టిగేషన్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు ...

## తెలంగాణ అసెంబ్లీ వ్యవహారాల సలహా కమిటీ(బిఏసి) మెంబర్‌గా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియామకం



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ శాసన సభ వ్యవహారల సలహా కమిటీ మెంబర్ గా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నియమించారు. బుధవారం రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ఈ ప్రకటన చేశారు. ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సభ వ్యవహారల సలహా కమిటీ మెంబర్ గా నియమించారు. వీరితో పాటు చైర్మన్ గా గడ్డం ప్రసాద్ మిగతా తొమ్మిది మంది ని శాసన సభ వ్యవహారల సలహా కమిటీ సభ్యులు గా నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ని,మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని,పొన్నం ప్రభాకర్ ని,కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని,కడియం శ్రీహరిని,అక్బరుద్దీన్ ఓవైసీ ని,కునమనేని సాంబశివ రావ్ లను సభ్యులుగా నియమించారు. ఇందుకు గాను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## రాష్ట్ర స్తాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేసిన కోచ్ జగదీష్

మక్తల్ ఫిబ్రవరి 08 వాయిస్ టుడే ప్రతినిధి: రాష్ట్ర స్తాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మక్తల్ మహాత్మా జ్యోతి రావు పూలె పాఠశాల విద్యార్థులకు ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో క్రీడాకారులు క్రీడా దుస్తులు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారాయణపేట జిల్లా క్రిడలా అధికారి వెంకటేష్ శెట్టి విచ్చేసి క్రీడాకారులు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న సమాజంలో అమ్మాయిలు అన్ని రంగాలలో రానిస్తున్నారు,మీరందరు కూడా ప్రతి ఒక్కరు మీకు నచ్చిన రంగంలో ముందుకు వెళ్ళాలి... నిరంతరం మీరు ఈవెనింగ్ రౌండ్ లో అథ్లెటిక్స్ లో శిక్షణ తీసుకుంటున్న అందరూ కూడా రాష్ట్ర, జాతీయ స్తాయి పోటీలో పాల్గొని మీ పాఠశాలకు, పట్టణానికి, జిల్లాకు, రాష్టానికి, దేశానికి పేరు తీసుకురావాలి తెలియజేశారు..పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుగుణ మాట్లాడుతూ మా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేసిన కోచ్ జగదీష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో క్రీడలు అధికారి వెంకటేష్ శెట్టి, ప్రిన్సిపాల్ సుగుణ , లిటిల్ ఐంజిల్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్ , రమణమ్మ, కోచ్ జగదీశ్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.




ఖమ్మం జిల్లాలో గత అర్ధరాత్రి పోలీసులు హైడ్రామా నడుమ డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ నేత ఇంటూరి శేఖర్‌ను అరెస్టు చేశారు. కూసుమంచి మండలంలోని జీళ్ల చెరువులో ఆలయ ఎండోమెంట్ భూముల విషయంలో అక్రమాలు చేటుచేసుకున్నాయన్న ఆరోపణలు వచ్చాయి. అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారని ఫిర్యాదులు రావడంతో అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో ఇంటూరి శేఖర్‌ను అరెస్టు చేయడం గమనార్హం. ఎందుకు అరెస్టు చేశారు? కారణం చెప్పాలంటూ ఉన్నతాధికారులను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రశ్నించారు. అక్రమ అరెస్టులను చట్టంముదు ఎదుర్కొటామని వ్యాఖ్యానించారు. నేలకొండపల్లి పీఎస్‌కి ఇంటూరి శేఖర్ ను పోలీసులు తరలించారు. పీఎస్ ఎదుట పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ ఆందోళన చేపట్టింది. ఇంటూరి శేఖర్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.




అసెంబ్లీ ఆవరణలో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చాంబర్ ను ప్రభుత్వం మార్చింది. ఆయనకు చిన్న చాంబర్ ను కేటాయించింది. ముందు కేటాయించిన కార్యాలయాన్ని స్పీకర్ కార్యాలయ అవసరాల కోసం కేటాయించింది. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష నేతకు చాంబర్ కేటాయించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, ఈసారి ప్రతిపక్ష నేతకు కేటాయించే చాంబర్ విషయంలో మార్పు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. చిన్న గదినే మాత్రమే కేసీఆర్ కు కేటాయించారు. ముందుగా కేటాయించిన చాంబర్ ను స్పీకర్ కార్యాలయ అవసరాల కోసం కేటాయించింది ప్రభుత్వం. ఈ అంశాన్ని బీఆర్ఎస్ చాలా సీరియస్‌గా పరిగణిస్తోంది. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పీకర్ కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. కేసీఆర్ కు కేటాయించిన చాంబర్ సరిపోదని, పెద్ద గదిని కేటాయించాలని వారంతా స్పీకర్ ను కోరుతున్నారు.

అదే విధంగా ప్రోటోకాల్ సమస్య తరుచూ తలెత్తుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారని వెల్లడించారు. దీనిపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేసీఆర్ ఛాంబర్ మార్పు, ప్రోటోకాల్ గొడవపై స్పీకర్ కు ఫిర్యాదు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. తెలంగాణ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. గతంలో అంటే అసెంబ్లీ సెషన్ ప్రారంభమైన మొదట్లో కేసీఆర్ కు ఒక చాంబర్ కేటాయించారు. ఎప్పుడూ ప్రతిపక్ష నేతకు కేటాయించే చాంబర్ అది. దాన్నే కేసీఆర్ కు కేటాయించారు. అయితే, ఈ సెషన్ ప్రారంభమైన తొలిరోజే ప్రధాన ప్రతిపక్ష నేత హెూదాలో కేసీఆర్ కు కేటాయించే ఛాంబర్ ను మార్చేసింది ప్రభుత్వం. ఓ చిన్న చాంబర్ ను కేసీఆర్ కు కేటాయించారు.

కేసీఆర్‌కు ఇచ్చిన ఛాంబర్ ను మార్చేయడం వెనుక కచ్చితంగా ఉద్దేశపూర్వకంగా, అవమానించేలా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలకు దిగిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఉన్నారు. ఆయన మాజీ ముఖ్యమంత్రి కూడా. తమ పార్టీకి 39మంది ఎమ్మెల్యేలు ఉన్నారు కాబట్టి ఇంత చిన్న చాంబర్ సరిపోదని, ప్రధాన ప్రతిపక్ష నేతకు ఆనవాయితీగా కేటాయిస్తూ వచ్చిన చాంబర్‌నే కేసీఆర్‌కు ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు.



## జిల్లాలో 6,77,936 మంది ఓటర్లతో పాటు 27 మంది యెన్.ఆర్.ఐ. ఓటర్లు, మరో 558 మంది సర్వీస్ ఓటర్లు

### - కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 8 వాయిస్ టుడే: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెకండ్ సమ్మరి రివిజన్-2024 లో భాగంగా జనవరి 1, 2024 నాటికి అర్హత కలిగిన ఓటర్లతో కలిసి రూపొందించిన ఓటరు తుది జాబితాను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం విడుదల చేశారు. తుది జాబితా మేరకు జిల్లాలో 6,77,936 మంది ఓటర్లతో పాటు 27 మంది యెన్.ఆర్.ఐ. ఓటర్లు, మరో 558 మంది సర్వీస్ ఓటర్లున్నారని కలెక్టర్ తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 3,27,724 మంది , మహిళలు 3,50,181 మంది కాగా మరో 31 మంది ఇతరులున్నారని అన్నారు. కాగా జుక్కల్ నియోజక వర్గంలో 2,01,935 మంది, యెల్లారెడ్డి నియోజక వర్గంలో 2,21,730 మంది కామారెడ్డి నియోజక వర్గంలో 2,54,271 మంది ఓటరులున్నారని అన్నారు. ఇట్టి తుది ఓటరు జాబితాను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని బూత్ స్థాయి అధికారులకు అందజేయడంతో పాటు తహసీల్దారు కార్యాలయాలు, కలెక్టరేట్ లో నోటీసు బోర్డుపై ప్రదర్శించామని కలెక్టర్ తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న తూప్రాన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ లు

మెదక్ వాయిస్ టుడే ప్రతినిధి:- మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మున్సిపాలిటీకి సంబంధించిన వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, అరుగురు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ రాముని గారి శ్రీశైలం గౌడ్ , కోడిప్యాక నారాయణ గుప్తా, మామిళ్ల జ్యోతి కృష్ణ, రవీందర్ రేడ్డి, మైనార్టీ నాయకులు హజర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు తూప్రాన్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సతీష్ చారికి రాజీనామా పత్రం అందజేశారు. అనంతరం తేలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తూప్రాన్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలను మున్సిపాలిటీ చైర్మన్ వ్యవహార తీరును వివరించినట్లు వారు తెలిపారు. అనంతరం గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సారెడ్డి అధ్వర్యంలో బిసి సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, నాగరాజు గౌడ్, రవీందర్ గుప్తా, వెంకట్ రెడ్డి, విశ్వ రాజ్, శ్రీకాంత్ ఉమర్, అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాలకులతో కానీ పారిశుధ్యం ప్రత్యేక పాలనాధికారితో సాధ్యం



నిజామాబాద్ జిల్లా లక్కోర గ్రామ పాలకుల పదవీకాలం ముగియడంతో లక్కోర గ్రామ ప్రత్యేక పాలనఅధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన వేల్పూర్ మండలం తాసిల్దార్ నాగార్జున గ్రామంలో పర్యటిస్తూ మురికి కాలువలు. తాగునీటి ట్యాంకు పైకి ఎక్కి దగ్గరుండి పారిశుద్ధ కార్మికుల చేతశుభ్రం చేయించినారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాను ప్రత్యేక పరిపాలన అధికారిగా ఉన్నన్ని రోజులు గ్రామంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి మరి చూసుకుంటానని గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో లక్కోరా గ్రామ కార్యదర్శి దేవేందర్.మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్మరాం . కారోబార్. గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.